వసంతుడు—కమలాక్షీ నన్నేడ్పింపకే ఇంక రావే.

పాప—ఎవరి నమ్మా పిలుస్తారు?

వసంతుడు—మా అమ్మాయిని, దూరమునుండి చూచి ఈమెను మా అమ్మాయి అనుకొన్నాను.

పాప—దాని పేరేమిటి?

వసంతుడు—తిరుపతి.

పాప—మీ అమ్మాయి ఎటుపోయినదో మీ రెరుగరా?

వసంతుడు—పొరుగింటివారి అల్లునకు కాస్పింపఁగా కుశల మడిగెద నని వచ్చినది. ఎటుపోయినదో కనఁబడదు.

పాప—మొదట ఎక్కడ కూర్చున్నారో అక్కడకు పోయి కూర్చుండుడి. ఎందు కామెను పిలుస్తారు?

వసంతుడు—ఇంటికిఁ బోవుటకు.

పాప—అప్పుడె యేల? ఇదే యిక్కడ విహారసమయము. ఇప్పు డింటికిఁ బోవుట యేమి సొగసు?

వసంతుడు—సొగసు బాగానే యున్నది. ఆడువాండ్రు వచ్చుటకు రాఁగూడదమ్మా. వేంకటరమణుని సన్నిధానమా? మంగతాయారు సేవా?

పాప—ఇక్కడికి ఆడువాండ్రు వచ్చిన బాధ యేమి?

వసంతుడు—నన్నేమీ వాగించకండమ్మా. (వెడలిపోవును)

పాప—ఏమిటిదా, ఈ చేవా ఆమె వంటి? ఎట్టివారైనను లోకసామాన్యసన్మానమైతే సౌజన్యమును పోలె దౌర్జన్యమునుగూడా యాపుమాపఁజాల రసుసూ. పెక్కిసంగ్రక్తులు నా కాంతిఁ పై దండెత్తెదరు; గాని కులటలను తగ్గింపగావా! వెక్కిరింతలోకము!

చ. పాటు విభ్రమసుందరు పయనమిచ్చిన స్థానము లేదె దానగన
బ్రతుకేమి యోచనకు నీకిచ్చితిని! దీపము వెక్కుడుఁ ద్రిప్ప గ్రమ్మదే
తెలివినిన నాథ కారణము! సత్పురుషులు నిగ్గిన జేరె దుష్టుసుల్?

పశువుకూడ సమానముగ నున్నదిగదా?—ఛీ, ఈప్రపంచమునకియే యిట్టిది. (యోచించి) కాని కేశవునకు ధన మెట్లు వచ్చినది?——పిల్లనమ్ముదానునకు ధనమున కేమి లోపము? కలియుగదా కలిదరిద్రుల నాటకపంటి అప్పిచ్చి కొంపలుదీయు ధనికులు! (మరల యోచించి) ఇటు నైన దొంగతనము జరిగియుండునా? సందేహ మేల? కలదుగదా నోరెఱుఁగని ముద్దరాలు, నగలతో నిండి పూచిన తంగేడువంటి లక్ష్మి, నాగారాబుకోడలు? కేశవుఁడు వెళ్లిన నాఁటనుండియు, ఆమె యొడలిమీఁద నగ లుండుట చూడలేదు. ఆమె పతి యూరున లేకుండుటచే నగలను ధరించుట లేదా? దొంగిలింపఁబడుటచే ధరించుట లేదా? అరయవలెను. (అని లేచి పరిక్రమించి) ఆమె యిప్పు డేమి చేయుచుండునో! (ఒక్క అడుగు వెనుకకు వేసి) అయినను సంకోచించుట కిది సమయము గాదు. (అని మేడమెట్లెక్కుట నభినయించి చూచి) అంతఃపురము నిశ్శబ్దముగా నున్నది. పిలిచెదను. (ముందుకు చూచి) పార్వతీ,

నేపథ్యమున

బాబయ్యా, వచ్చుచున్నాను.

(తలుపు తెఱచుకొని పార్వతి ప్రవేశించును. మంచముమీఁదకూర్చుండి లక్ష్మి కాన్పించును)

రామదాసు—నేను లక్ష్మిని జూడవలెను.

లక్ష్మి—(స్వగతము) ఇప్పుడిది యేమి?

పార్వతి—దయచేయవచ్చును. (లోనికిఁ బోయి) మామగారు వచ్చినారు. లేతల్లీ!

రామదాసు—(ద్వారముచెంతకు వచ్చి) అమ్మా, లక్ష్మి.

లక్ష్మి—(సిగ్గుతో) ఎందుకు మామయ్యా?

(మంచము దిగును)

రామదాసు—ఏమియు లేదమ్మా, నీనగ లన్నియు నొక్కమాఱు చూడవలెను.

లక్ష్మి—ఔను పార్వతీ, ఔను. నాదానా లిట్లు ఫలించినవి. నానోము లిట్లు ఫలించినవి. నాపూజ లిట్లు పరిణమించినవి. అన్నిటికంటె నాపాపము ఇట్లు పరిపక్వమైనది. ఒకళ్ల ననవలసిన పని యేమున్నది? పరకాంతలను కన్నెత్తి చూడని యుత్తముఁగని నాహృదయేశ్వరుఁడు ఇట్లు వారకాంతకు దాసుడగుట యేమి? అంతయు నాదురదృష్టము. నాప్రారబ్ధకర్మము. నాపతి మదేకజీవితుఁడు అని గర్వించితిని; గాని నానాథుని హృదయమునందలి నాపదవిని ఒక వెలయాలు ఆక్రమించినది. ఇఁక నీయిల్లుమాత్ర మాక్రమింపదా? పార్వతీ, ఇఁక నేను బ్రతుకుటకంటె చచ్చుట మేలుగాదా?

పార్వతి—అమ్మా, అట్లేల తలంచాలి? మీపుణ్యము మంచిదైతే దొరగారి హృదయము వెంటనే మారిపోఁగూడదా?

లక్ష్మి—పుణ్యము లేనిది; గావుననే యిట్లు జరిగినది. పార్వతీ, నాకు వారకాంత సవతియా? జీవితేశ్వరుఁడు దాని సెలవు లేనిదే ఇఁక నాతో మాటలాడఁడా? ఇఁక నాకు వారకాంత పడుబత్తె మిచ్చునా? తోడివారందఱు ఇఁక నన్ను వ్రేలుపెట్టి చూపి ఈయభాగ్యురాలి మగఁడు భోగముదాని నుంచుకొనినాఁడని చెప్పుకొందురా? ఓసీ, నాతల తిరుగుచున్నది. పట్టుకొనవే. (కన్నులు మూసికొని ఒఱగును)

పార్వతి—(పట్టుకొని) అమ్మా, ఏల మీకీ వెఱ్ఱి?

లక్ష్మి—(మూర్ఛిల్లిపడిపోవును)

పార్వతి—అమ్మా (చూచి) ఈమె మూర్ఛిల్లినట్లు ఉన్నది. ఏమి చేయుదును?

(అప్పుడు కేశవరావు ప్రవేశించును)

కేశవ—పార్వతీ,

పార్వతి—(అటుచూడకయే) వచ్చితివా? హా, చిన్నదొరా, ఎంత పని చేసినావు? చలిదేలువలె ఉండిన నసాళి మంటబొడిచినావే.

కేశవ—పార్వతీ,

శ్యామలరావుగారు చతురికతో ఏమో అనబోయినారట. మీరంతా కనకాంగికోసము తపస్సు చేస్తున్నారే.

నారాయణ — నేను మహాహ్లాదప్రాప్త్యము కేశవరావునకు ఇట్టి యూహయే లేదు. ఆతనికి నేను అనేకవిధముల బోధించి మెడలు వంచవలసి వచ్చినది. నీవు చెప్పినవారందఱూ కనకాంగికోసము ఎముక మాంచేవారే అయితే కన్నెఱికము చేయుటకేల ముందుకు రాలేదు?

సాప — కొందఱు తాహతు లేక. కొందఱు ధైర్యములేక. కొందఱు ఆసుఖము తెలియక. రామరాజుగారు మనసు రహస్యముగా ఒక్కరాత్రి గడపితే "ఇవిగో" అని నగా చూపి రూపాయల నోట్లు మూడు చూపినారు.

నారాయణ — సరే. శంకరులకు అంతముండదు. కనకాంగి సుకుమారాలు అనీ, లోపము లేని రసికురాలు అనీ, కుందనపు బొమ్మ అనీ రూపాయలు చూపినవాండ్లే దాని పాదములవద్ద కూర్చుండుటకైన తగడనీ, యింత దూరము చెప్పినాను. అదిగాక నీయిష్టము. దాని భాగ్యము.

సాప — అంతేగాని మీకు కుంటలు వేయను.

నారాయణ — నీవు చెప్పిన "ఊహలుచేసే" అన్నది గాని నేను చెప్పిన "పోషకవర్య" అంటున్నది. పైగా "కేశవరావుగారితో చెప్పుతాను" అంటున్నది.

సాప — సరే. పైవాళ్లని ఎవరని నమ్మినా యుండే. నాదారి యేదో నేనే చూచుకొంటాను లెండి. కన్నదానికి నాకు తప్పునా?

నారాయణ — ఇంతలోను ఇప్పుడు పెద్దచిక్కు ఒకటి వచ్చినది. రామదాసుగారు ఏమయినారో ఎవరికీ తెలియుట లేదు. ఆయనను గురించి యింటికొక మాట చెప్పుచున్నారు. మనుష్యుని కొక యూహ చేయుచున్నారు. వెళ్లుచు వెళ్లుచు రంభ నాగమ్మని చెప్పుదెబ్బలు కొట్టినాడట. వారి యార్భాటము పట్టలేకుండ నున్నాడు. నూఱురూపాయలు ఇచ్చినంగాని వాండు ఊరకుండ ననుచున్నాడు. ఇనుపపెట్టె తాళములకోసము ఇల్లంతా వెదకినా కేశవరావుగారికి దొరక లేదట. నిప్పు నెట్టిపగ్గలకు వెళ్లంగా నెలదినములు తాళవలె ననుచున్నాడు.

రంగయ్య — శాస్త్రులుగారూ, నాకు పనే ప్రధానంగాని డబ్బు గాదు. నా సంగతి యింకా మీకు బాగా తెలియదు. కొన్నాళ్లు పోనియ్యండి మీచేత నే "అబ్బే, కేశవరావు" అనిపిస్తాను.

నారాయణ — అయితే సెలవండి మరి. నేటిరాత్రి వాళ్లు మేళానికి వెళ్లుచున్నారు. వారము దినములదాకా రారు. వచ్చిన పిదప మీ వ్యవహారము —

రంగయ్య — చూడండి. వెళ్లినచోట అయితే మనకి మరీ మంచిది. అయ్యాకి అనుమానమే కలుగదు.

నారాయణ — అయితే మూడోజాము. ఇక పోతాను.

రంగయ్య — సరే. దయచేయండి. మీకు పట్టులు గిట్టులు ఏమయినా కావలిస్తే కొట్టుమీదికి వెళ్లండి. గుమాస్తాతో చెబుతాను రహస్యంగా. చూడండి. అక్కడి బేరం కానాలిసుమండీ.

నారాయణ — ఆమాట నాకు చెప్పవలెనా? నాతో వ్యవహారము చెట్టు చెట్టులాగున ఉండవలసినదే. పైవాళ్లు రాలుపు గాయలతో తృప్తిపడవలసినదే.

రంగయ్య — ఆఁ. అట్లుండాలి వ్యవహారం. మీకు తెలియ దేముంది? అబ్బే. సానోళ్లకి గురువులౌతారు.

నారాయణ — అయినా కోమట్లవద్దనా? మరి సెలవు. (అని ముందుకు వచ్చి స్వగతము) ఎవరేమి ఏళ్లు పోయిన నాకేమి? ఒక్క కేశవరావు సేనమ్ముకొని దుంపటే లాభము లేదు. కనకాంగి నామాటకు అనుగుణంగా లేదు గదా? ఈరీతిగా నలుగురు ధనమదాంధులను దాని పాదములవద్ద కూలవేసితి నంటే దానికి, నాకుగూడా రాజయోగమే. ఇక పైవాళ్ల సంగతి నాకెందుకు? ఈసమయములోనే మేలుకొంటే నాలుగురాళ్లువోరకను. కామరాజు ఒకడు వెంటబడుచున్నాడు. ఆయనచేయి అంత పెద్దది గాదు. ఋణాలలో పడి ఉన్నాడు. పైగా ఇంటివద్ద భార్య పెత్తనము. అయినా వదలగూడదు. కనకాంగి మేళములో కాకినాడలో ఉన్న వారము దినములు దానికి కాసులతో అభిషేకము అయితే నాకు రూపాయలతో. నా ప్రజ్ఞ యొక్కడ

ఎంత తప్పు? ఎంత తెలివిమాలిన పని? (క్రిందికిఁజూచి) గోతిలో పడిపోయితిని.
అంధకారబంధుర మగు పాడునూతిలో కూలఁబడితిని. ఇఁక నింటికి పోయి
నను ఈశుఁడున్న పోదు. ఈవార్త నూయగు. ఈశుఁ డిక మానఁడు. "కేశవరావు
సానినుంచుకొని భార్యను అత్తమామలను చూచుటకు మొగము చెల్లక కొన్ని
దినములు ఒక దరిద్రుని యింట దాఁగినాఁడు" ఈశాఁడు ఇఁక నీజన్మములో
పోదు. (శిరము గొట్టుకొని) అయ్యో, చెడితిని. (నుదుట చేయి నుంచుకొని యాలో
చించి) నాబ్రతుకు ఎన్ని విధముల పాడైనది? ఏగారిపాటివారి యింటఁబుట్టి,
కల్లూరివారి దౌహిత్రుఁడనై, నారి పిల్లను పెండ్లిచూడుట యేమి? సానిదానికి
కన్నెరికము చేయుట యేమి? ఎంత పాడుపని? ఎంత నిర్భాగ్యప్రకార్యము?
అనేకులకు వేలకొలఁది అప్పుపెట్టఁగలవాఁడను ఒకనివద్ద అప్పు పుచ్చుకొని
బొంకుట యెఱుఁగనివాఁడను మాయపన్ని, పాదసేవకు తొందరపడుచున్న
కులకాంతను ఎడమకాల తన్ని ఈపాడుపని నిమిత్తము చేసి పట్టణముపోవుటా?
అయ్యో, భ్రష్టుఁడనైతిని. దేవగురువుకంటె నాయనగారి వాక్కు తెలియదు
రెయ్యేను. బావకని బోలు లక్ష్మి యింట నిరాహారములు మాని యుండుచుండెను.
నేను వారకాంత యింట నివాసమా? గాని విడిచి యుండలేకపోవుటా?
కాకినాడనుండి అది వచ్చునంతవఱకు దినవారము మొల్లని తిండి పెంగయా?
దానితోఁగూడ కాకినాడ వెళ్లుటకు పీడలేక ఇక్కడ ఇల్లు కట్టుటా? ఛీ ఛీ,
ఏమి పని యిది? ఇంతకంటె మరణము మేలే కదా. (కండ్లు మూసికొని యాలో
చించి) కనకాంగి—నేను కన్నెరికము చేసిన సానిపిల్ల త్రోసివేయవలసిన
దేనా? నేననిన నెంత భక్తి? ఎంత ప్రేమ?—గాని అది నాయొక్కనితోడ నే
యుండిపోవునా? పాప అట్లు జనిచ్చునా? కనకాంగికి ఈదీక్ష నిలుచునా?
కాకినాడలో గజభంగము కాకుఁడ ఇంటికి చేరునా? అయితే నారాయణ
శాస్త్రి మేళముతోఁగూడ వెళ్లవలసినపని యేమి? మొన్న రంగయ్యసెట్టి కబురు
చేయఁగా పోయివచ్చి బడుగుచుఁగతి మాట్లాడుట కని చెప్పెను. అది నిజమే
యగునా? రంగయ్య కనకాంగిమీఁద కన్ను వేసియుండునా? (ద్వారము దెసఁ

జూచి) సుబ్బయ్యా. (అని పిలుచును)

సుబ్బయ్య.—(ప్రవేశించి) ఎందులకు?

కేశవ—చూడు. రంగయ్యశెట్టిగారికడకుఁ బోయి నా పేర చీటివ్రాసి కొని యేఁబదిరూపాయ లిమ్మని యడిగికొనిరా.

సుబ్బయ్య—సరే. (వెడలిపోవును)

కేశవ—(స్వగతము) రంగయ్య సంగతి దీనితోఁ గొంత తెలియఁగలదు. అతని బుద్ధి మంచిది గాదు. కొంత కాలము నుండియు కొంత రుణము చేసికొని యిప్పుడు సుఖజాడ్యములతో బాధపడుచున్నాఁడు. సుబ్బశాస్త్రిమాట కొడుకువద్ద గడ్డిపోఁచయును అనుట లేదు. అతని సంపాదన యతని ఖర్చునకు చాలుట లేదు. (ఆలోచించి) ఈవిషయమున నేను రంగయ్య నాక్షేపించుటా? నెల మీఁద పదిదినములలో నాలుగువేలు బూడిద చేసినవాఁడను ఒకని ఖర్చును గుఱించి నేను విమర్శించుట యేమి? నాయనగారి నిర్వాహకత్వమును మంట గలుపుచున్న నేను సుబ్బశాస్త్రికొడుకు నాక్షేపించుట యెందులకు?

సుబ్బయ్య—(ప్రవేశించి) రంగయ్య గ్రామములో లేఁడు. కాకినాడ వెళ్ళినాఁడట. వారముదినములవఱకు రాఁడన్నారు. (వెడలిపోవును)

కేశవ—సరే. (స్వగతము) తేలినది సంగతి. (ఉద్వేగముతో) కనకాంగి చెడిపోయినది. ఈకుట్ర శాస్త్రి పన్నినాఁడు. లేకుంటే శాస్త్రి కిప్పుడు కాకినాడలో నేమి పని? అన్నా, ఎంత పని చేసినాఁడు శాస్త్రి? ఇంతకంటె కృతఘ్నత యుండునా? ఇంతకంటె ద్రోహము ఉండునా? శాస్త్రి నుప్పు పాతర వేసినను పాపము లేదు. సరే. ఇంటికి రానిమ్ము—శాస్త్రి గడ్డితింటే, పాప పూరి మేస్తే, కనకాంగికైన అన్నము తినదా? ఏమో? చెప్పలేము. ఎటు నిశ్చయించుటకును వీలు లేదు. చెడుటకు మార్గము అవకాశములు చాలఁ గలవు. ఇంతకూ నిజము తేలుట యెట్లు?—(ప్రకాశముగా) సుబ్బయ్యా,

సుబ్బయ్య—(ప్రవేశించి) ఎందుకు?

కేశవ—(ఆలోచించి) సరే. ఇప్పుడు కాదు పో.

